# కల్యాణమస్తు!

## తిరుమలశ్రీ



శీతాకాలపు చలికి ముసుగు తన్ని పడుకున్న మిత్రుణ్ణి బలవంతంగా లేపి కూర్చోబెట్టి "ఒరేయ్ హరీ! నాకు హరీమనాలనుందిరా" అన్నాడు చంటబ్బాయ్.

"ఇప్పుడన్నావు కదురా హరీ అని!" అన్నాడు హరి ఆవలిస్తూ.

"నేను ఛస్తానంటున్నానురా ఫూల్!" అన్నాడు చంటబ్బాయ్ కోపంగా

"ఒరేయ్, ఎముకలు కొరికే చలిలో అర్ధరాత్రి నిద్ర లేపి కూర్చోబెట్టి హరి కథలు చెప్పడానికి, నీకు నేనేం అన్యాయం చేసాన్రా?" అన్నాడు హరి ఏడుపు స్వరంతో.

"అన్యాయం చేసింది నువ్వు కాదురా, మా నాన్న. ముడ్డి కిందకు ముప్పయ్యేళ్ళొచ్చినా నాకు పెళ్ళీడొచ్చిందన్న సంగతి ఆ పెద్దాయనకు తెలిసి చావదేమిట్రా?" అన్నాడు చంటబ్బాయ్, ముఖారి రాగమంతా ముఖంలోనే కురిపిస్తూ.

"ఈడుకు తోడు చక్కటి ప్రభుత్వోద్యోగము... పెద్దలు గడించి పడేసిన ఆస్తి.... హీరోకి తక్కువ జీరోకి ఎక్కువ అయిన ఫేసూ... బేరం పెట్టలేగానీ అనకాపల్లి బెల్లపచ్చులా

ఎగరేసుకు పోరా నిన్ను?" అన్నాడు హరి, మళ్ళీ దుప్పట్లో దూరేస్తూ.

చంటబ్బాయ్‌కి ముప్పయ్యో ఏడు పూర్తయి ముప్పయి రోజులైంది. చూపులకు నదరుగా, నాజూగ్గా ఉంటాడు. సీనియర్ అసిస్టెంటుగా పని చేస్తున్నాడు. హరికి అతని కంటే రెండు మూడేళ్ళు చిన్నవాడు ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఇద్దరూ రూమ్మేట్స్, ఫ్రెండ్స్‌ను.

చంటబ్బాయ్ తండ్రి నందీశ్వర్రావుకి కట్నం ఎనర్జీ అయితే, కొడుక్కి కట్నమంటే ఎలర్జీ. కట్నం తీసుకోనివాడు వచ్చే జన్మలో కటిక దరిద్రుడిగా పుడతాడంటాడు తండ్రి. కట్నం తీసుకుంటే పీటల మీద కూర్చోనంటాడు కొడుకు. తండ్రికి కట్నం ఫిగరూ, కొడుక్కి పిల్ల ఫిగరూ నచ్చాలి. అదంతా కుదరని వ్యవహారం. అందుకే అంత ఆలస్యం.

చిన్నప్పుడే తల్లి మరణిస్తే మళ్ళీ పెళ్ళాడకుండా తల్లీ, తండ్రీ తానే అయి చంటబ్బాయిని పెంచుకొచ్చాడు నందీశ్వరరావు కొడుకుని. అందుకే తండ్రంటే గౌరవం కొడుక్కి.

కాని, ఆఫీసులో అమ్మాయిల ముందు చాలా అవమానకరంగా అనిపిస్తోంది చంటబ్బాయికి. లంచ్ టైమ్‌లో భోంచేస్తూ సడన్‌గా ముదురు బెండకాయల గురించి మాట్లాడుకుంటారు వాళ్ళు. ఆ రోజు బెండకాయ కూర కాకపోయినా తన గురించేనేమోనన్న అనుమానం పీడిస్తూ ఉంటుంది అతన్ని. ఇంకో రోజున టీ టైమ్‌లో బజ్జీలు తింటూ ఎక్కడో, ఎవరో 'కొజ్జా' ఎన్నికల్లో గెలిచిన వైనం చెప్పుకుంటూ అమ్మాయిలు తన వంక చూసి కిసుక్కున నవ్వుకుంటే, అవమానంతో తల కొట్టేసినట్టవుతుంది అతనికి.

ఆనక ఆ విషయంలో హరితో మొర పెట్టుకుంటుంటే "నువ్వు ఆ బాపతని వాళ్ళ అనుమానమని నీ అను[illegible]నూ?" అనడిగి చంటబ్బాయ్ చేత జెల్లలు తిన్నాడు.

ముఖ్యంగా తన సెక్షన్‌లోనే టైపిస్టుగా పనిచేసే సహజ తనను చూసి ముసిముసి నవ్వులు నవ్వుకోవడం, ఆమె చొట్టబుగ్గల నవ్వు చూడ్డానికి బావున్నా ఆమె తనను ఉడికిస్తుందేమోనన్న అనుమానం చంటబ్బాయికి.

ఆ అవమానాలను భరించలేక తనంతట తానే పిల్లను వెదుక్కోవాలన్న నిర్ణయానికి వచ్చాడు చంటబ్బాయ్. పత్రికల్లోని పెళ్ళి పందిరి, పెళ్ళి పిలుపులను మిత్రులిద్దరూ భూతద్దాలతో స్కాన్ చేసి చివరికి ఓ సంబంధాన్ని పట్టుకున్నారు.



'జనని' దశమ వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న శ్రీ పోపూరి విశ్వనాథ్. చిత్రంలో శ్రీ నేతి శివరామశర్మ, శ్రీ ఒ.ఆనందరామ్, శ్రీమతి నిర్మలా పళనివేల్, శ్రీ గుడిమెట్ల చెన్నయ్య, శ్రీ మందల కృష్ణయ్యలు ఉన్నారు.

1993లో గురుపూర్ణిమ నాడు స్థాపించబడి దశాబ్ద కాలం పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, తెలుగు వారిని ప్రోత్సహిస్తూ, విద్యార్థులను చేతనైనంతగా ఆదుకుంటూ, పేదవారైన తెలుగు ప్రజలకు వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పాటు పడుతున్న 'జనని' సాంస్కృతిక సమితి ఇటీవల తన దశమ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చెన్నై ఆదాయపు పన్ను శాఖ మాజీ కమిషనర్ శ్రీ ఒ.ఆనందరామ్ జనని దశమ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించి తొలి ప్రతిని జనని అధ్యక్షురాలు డాక్టర్ నిర్మలా పళనివేల్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు లోని తెలుగు వారు భేషజాల కోసం, ఉద్యోగ అవకాశాలు చేజారిపోతాయన్న భయంతో తెలుగు మాట్లాడ్డం నామోషీగా భావిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జనని ప్రధాన కార్యదర్శి శ్రీ గుడిమెట్ల చెన్నయ్య మాట్లాడుతూ చెన్నైలో 1960 వరకు ఉన్న తెలుగు భాష స్వర్ణ చరిత్రను పునరావృతం చేయాలన్నదే జనని ఆశయమని పేర్కొన్నారు.

**(ఒ.వి)**

సిటీగర్ల్ కదా అని అల్ట్రా మోడర్న్‌గా తయారయ్యి హరిని తోడు తీసుకుని పెళ్ళి చూపులకి వెళ్ళాడు చంటబ్బాయ్.

పిల్ల తండ్రి పేరు ఎబిసిడి రావు. "ఆ పేరు విని అపార్థం చేసుకోకండి. ఇంగ్లీషులోని ఆల్ఫాబెట్సన్నీ నాకు కంఠస్తమే!" అన్నాడతను పగలబడి నవ్వుతూ.

అతని కలుపుగోలు తనానికి ముచ్చట వేసి గలగలా మాట్లాడేశాడు చంటబ్బాయ్. "మీ ఫ్రెండ్ అసలు నోరు విప్పలేదు. మాటలు రావా?" అన్నాడు రావు తన జోక్‌కి తానే పగలబడి నవ్వుతూ.

"సైలెన్సూ, సింప్లిసిటీ మా హరి వాచ్‌వర్డ్స్ లెండి" అన్నాడు చంటబ్బాయ్. మాటమాటకూ పగలబడి నవ్వడం అతని హాబీ కాబోలనుకుంటూ.

రావు కూతురు మాలిని సాఫ్ట్ డ్రింక్స్ ట్రేలో పెట్టుకుని ఒయ్యారంగా నడిచి వచ్చింది. పాతికేళ్ళుంటాయి ఆమెకు. నెమలి రంగు పోచంపల్లి కాటన్ శారీలో సింపుల్‌గా చూడ చక్కగా ఉంది. "తల్లి లేని పిల్లయినా లోటు తెలీకుండా పెంచాను నా చిట్టి తల్లిని. మెట్టినింటి వెలుగవుతుంది." అని పగలబడి నవ్వాడు రావు.

చంటబ్బాయ్‌కి అతని నవ్వు నచ్చకపోయినా, కూతురు నచ్చింది. 'సిటీ పిల్ల అయినా సింపుల్‌గా ఉంది' అని మెచ్చుకున్నాడు హరి కూడా. స్నేహితుడి చెవిలో.

అమ్మాయి లోపలికి వెళ్ళగానే "మీ అమ్మాయి నాకు నచ్చింది. ఆమె ఇష్టం కూడా తెలుసుకుంటే బావుంటుంది" అన్నాడు చంటబ్బాయ్.

రావు పగలబడి నవ్వి లోపలికి వెళ్ళాడు. కాస్సేపటికి తిరిగొచ్చి "సింప్లిసిటీని లైక్ చేసే మా మాలిని సింపుల్‌గా ఉన్న మీ ఫ్రెండ్‌నే పెళ్ళాడతానంటోంది" అంటూ పగలబడి

నవ్వాడు.

"ఆఁ....?! హరిగాణ్ణా..." అని చంటబ్బాయ్ తెల్లబోతే, "నాకభ్యంతరం లేదండీ!" అన్నాడు హరి వెంటనే.

"ఒరేయ్, మిత్రద్రోహీ!" అంటూ పీక పట్టుకోబోతే, "సారీరా! నీ మూలంగా నేనో ఇంటివాణ్ణవుతున్నానంటే నీకు మాత్రం ఆనందం కాదూ?" అన్నాడు హరి, సెంటిమెంట్ ఇంజెక్ట్ చేస్తూ.

"సిటీ బ్రెడ్ కదా మాడ్ ఫ్యాషన్స్‌ని లైక్ చేస్తుందనుకుని మోసపోయాను" అంటూ తల పట్టుకున్నాడు చంటబ్బాయ్.

* * *

ఓ రోజు ఉదయమే మాడర్న్ డ్రస్‌లో వున్న పాతికేళ్ళ కుర్రాడొకడు వచ్చి "చంటబ్బాయ్‌గారున్నారా?" అనడిగాడు.

"నేనే... నువ్వెవరు?" అనడిగాడు చంటబ్బాయ్.

"అయాం రయ్య. పి.పి. రయ్య" అన్నాడు ఆ కుర్రాడు.

"రయ్య ఏమిటీ రొయ్య లాగ?" వింతగా చూశాడు చంటబ్బాయ్.



## యుక్తాముఖి తడాఖా

ఈ మధ్య ఉపరాష్ట్రపతి భైరవ్‌సింగ్ షెకావత్ జరిగిన ఓ సన్మాన సభకు మాజీ ప్రపంచ సుందరి యుక్తాముఖి కూడా హాజరైంది. ఆమె ఆ ఫంక్షన్‌కు ధరించి వచ్చిన అర్ధనగ్న దుస్తులను చూసి అక్కడ అందరూ తెల్లబోయారు. పాపం యుక్తాముఖిని ఆ కార్యక్రమానికి ఆహ్వానించిన వ్యక్తులు ఎందుకు ఆమెను పిల్చామా అని తల పట్టుకున్నారు. అయినా 'మార్కెట్' సినిమాలో ధరించిన దుస్తులు అన్ని చోట్లకూ ధరించి వెళ్ళకూడదన్న విషయం కూడా తెలియకపోతే ఎలా? సినిమా పార్టీలకు అలాంటి దుస్తులతో వెళ్ళినా ఫలితం ఉంటుంది. కానీ ప్రముఖులు హాజరయ్యే కార్యక్రమాలకు అలా వెళ్ళటం వల్ల చెడ్డ పేరు రావడం తప్ప ఒరిగేదేమీ ఏం ఉండదన్న చిన్న విషయం కూడా తెలియకపోవటం వల్లనే యుక్తాకు సినిమాల్లో ఛాన్సులు లభించడం లేదట.


"మాడర్న్‌గా ఉంటుందని పెళ్ళిళ్ళ పేరయ్యని పి.పి. రయ్యగా కుదించాను" అన్నాడు ఆ కుర్రాడు నవ్వుతూ.

"నువ్వు... పెళ్ళిళ్ళ పేరయ్యవా?" బోలెడంత ఆశ్చర్యపోయాడు చంటబ్బాయ్.

"య్యా... మూడేళ్ళ సర్వీసు, ఆరు పెళ్ళిళ్ళ అనుభవమూను నాది" అన్నాడు ఆ కుర్రాడు దర్పంగా. "మీకో చక్కటి సంబంధం చూశాను".

పెళ్ళి పిలుపు, పెళ్ళి పందిరి అచ్చిరాలేదనిపించి, పెళ్ళిళ్ళ పేరయ్య ద్వారా ప్రయత్నించమని సలహా ఇచ్చారెవరో చంటబ్బాయ్‌కి. ఆ ప్రయత్నమే 'రయ్య'రావ్.

"విలేజ్ గర్ల్ అనుకోకపోతే అన్ని విధాలా మీకు యోగ్యమైన సంబంధం" అంటూ ఆ పిల్ల ఊరు, వివరాలూ చెప్పి ఆ ఆదివారం పెళ్ళి చూపులకు దివ్యమైన ముహూర్తం ఉందన్నాడు రయ్య.



## నా అదృష్టం

'ఖ్వాయిష్' చిత్రంతో సంచలనం సృష్టించిన మల్లికా షెరావత్ అసలు పేరు రీమా లాంబా. ఇప్పటికే రీమా, రియా, రిమీ పేర్లతో హీరోయిన్స్ ఉండటంతో తన పేరు మార్చుకోవాల్సి వచ్చిందని చెబుతున్న మల్లికా షెరావత్ హీరోయిన్స్ సెక్సీగా కనిపించడానికి ఎంత కష్టపడతారో నాకు తెలుసు. లక్కీగా నాకు మంచి శరీర సౌష్టవం గొప్ప వరంగా వచ్చింది. దాన్ని ప్రదర్శించడం నా అదృష్టంగా భావిస్తాను. అయినా చక్కటి శరీరాన్ని ప్రదర్శించడానికి వెనుకాడాల్సిన పనిలేదని నిర్మొహమాటంగా చెబుతోంది.

తొలిసారి అనుభవం గుర్తుకొచ్చి పెళ్ళి చూపులకు ఈసారి ఎవరినీ తోడు తీసుకువెళ్ళకూడదని నిశ్చయించుకున్నాడు చంటబ్బాయ్.

* * *

మొదటి అనుభవంతో ఓ 'సత్యం' తెలిసి వచ్చింది చంటబ్బాయ్‌కి. నేటి అమ్మాయిలు తాము మోడర్న్‌గా ఉన్నా తన పార్ట్‌నర్ మాత్రం సింపుల్‌గా ఉండాలనే కోరుకుంటారని...! అందుకే ఈసారి లాల్చీ, పైజామాలో సింపుల్‌గా తయారయ్యాడు.

పెళ్ళిళ్ళ పేరయ్య వేషం చూసి, "ఏమిటోయ్ రయ్యా? జీన్సూ, సన్‌గ్లాసెస్ - పాప్ సింగర్‌లా తయారయ్యావ్? పైగా చేతిలో సెల్ ఫోన్, నడుంకి పేజరూను" అన్నాడు చంటబ్బాయ్ ఆశ్చర్యంగా.

రయ్య నవ్వి, "ఈ రోజుల్లో షో లేకపోతే ఏ బిజినెస్సూ రాణించదు మాస్టారు! పెళ్ళిళ్ళ పేరయ్యంటే పిలక పంతులు ఇమేజ్ పోయి చానాళ్ళయింది" అన్నాడు.

భూషణంగారు ఆ ఊర్లో డబ్బున్న మోతుబరి. రవళి అతని ఏకైక సంతానం. డిగ్రీ చదివింది. అందంగా ఉంటుంది. చంటబ్బాయ్‌కి బోలెడు నచ్చేసింది.

"అమ్మాయి అచ్చు తెలుగు సినిమా హీరోయిన్‌లా ఉంది కదూ మాస్టారూ?" అన్నాడు



## ఇదే నా జీవితం

సమీరా రెడ్డికి సినిమానే జీవితమట! 'నేను జీవితంలో సాధించాలనుకున్నది నటిగా ఇండస్ట్రీలో వెలుగొందడమే. నేను ఏదైనా చెయ్యాల్సింది ఉందంటే అది సినిమాల్లోనే ఉంది. ఇండస్ట్రీని వదిలి ఇంకెక్కడికీ వెళ్ళే ఆలోచన లేదు" అని అంటోంది. నీకు ఉంటే చాలదు కదా, ప్రేక్షకులకు నువ్వు నచ్చితేనే కదా నీ సినిమాలు చూస్తారంటే మాత్రం, 'నాకు వారిచే శభాష్ అనిపించుకోగలనన్న నమ్మకం ఉందని పెద్ద ఫోజు ఇచ్చింది.

రయ్యా అతని చెవిలో.

చంటబ్బాయి అనుమానంగా చూస్తూ "ఏంటి కథ, నా కంటే నువ్వే ఎక్కువగా మురిసిపోతున్నావ్?" అన్నాడు మెల్లగానే.

"ఆహా... నేను తెచ్చిన సంబంధం సూపర్బ్ అంటున్నానంతే!" అన్నాడు రయ్యా. మీరు శుభం పలికితే సంబంధం ఖాయం చేసేస్తాను".

"శుభం" అన్నాడు చంటబ్బాయ్.

అమ్మాయిని లోపలికి పంపించి, "భూషణంగారూ! అమ్మాయి అబ్బాయికి నచ్చింది. మిగతా విషయాలు మాట్లాడేసుకుంటే ముహూర్తాలు పెట్టేసుకోవచ్చు" అన్నాడు రయ్యా హుషారుగా.

అంతలో లోపలి నుంచి "ఓసారిలా వస్తారూ?" అంటూ భార్య పిలవడంతో వెళ్ళాడు భూషణం.

కొంత సేపటికి తిరిగొచ్చి "పెళ్ళి కొడుకు, మరీ గిరీశం టైపులో ఉన్నాడు. పేరు కూడా పాత చింతకాయ తొక్కులా ఉంది. ఫలానా సీరియల్ నవలల్లో పేరు, వేషమూ మాడర్న్‌గా ఉన్న రయ్యానే చేసుకుంటానంటూ మంకుపట్టు పడుతోందయ్యా నా కూతురు!" అన్న భూషణం పలుకుల్ని వినగానే - "ఆఁ...!?" అంటూ చంటబ్బాయ్ కుర్ర పంతులూ ఒకేసారి మూర్ఛబోయారు. ఇద్దరి కారణాలూ వేరైనా?

భూషణం కంగారుపడుతూ ఫ్రిజ్‌లోంచి ఐస్ వాటర్ తెప్పించి ఇద్దరి ముఖాలమీదా కళ్ళాపి చల్లినట్లు చల్లితేగానీ కోలుకోలేదు వాళ్ళు.

"మా రవళిని పెళ్ళాడ్డానికి మీకేమైనా అభ్యంతరమా రయ్యాగారూ?" అని భూషణం అడగడంతో "మీలాంటి మోతుబరులు పిలిచి పిల్లనిస్తానంటే కాదనడానికి నేనేమైనా బడుద్ధాయినటండీ?" అన్నాడతను ఆనందంగా.

చంటబ్బాయ్‌కి కోపం వచ్చింది. "డామిట్! ఇవి 'నా' పెళ్ళి చూపులు. మరొకరు సంబంధం కుదుర్చుకోవడం అన్యాయం!" అని అరిచాడు.

"ఇందులో న్యాయాన్యాయాల ప్రసక్తి ఎక్కడుందయ్యా, ఇష్టాఇష్టాలు తప్ప" అని భూషణం అనడంతో "శుభం! వెంటనే ముహూర్తాలు పెట్టించెయ్యండి మావగారూ!" అన్నాడు రయ్యా హుషారుగా.

మళ్ళీ మూర్ఛబోయాడు చంటబ్బాయ్.

* * *

అది జరిగిన వారం రోజులకే తండ్రి దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది చంటబ్బాయ్‌కి. అదే ఊళ్ళో మంచి సంబంధం ఉందనీ, మర్నాడు పెళ్ళి చూపులనీ, తాను బయలుదేరి వస్తున్నాననీ. తండ్రి తెచ్చే సంబంధాలమీద తనకంతగా నమ్మకం లేకపోయినా, తాను స్వయంగా చూసుకున్నవి చేదు అనుభవాలనే మిగల్చడంతో, తండ్రి మాట కాదనాలనిపించలేదు చంటబ్బాయ్‌కి.

ఎందుకైనా మంచిదని బయలుదేరే ముందు "నాన్నా! నేను ముందే చెబుతున్నాను. కట్నం గిట్నం అన్నావంటే ఊరుకోను, ఆఁ..." అన్నాడు తండ్రితో.

యాభై మూడేళ్ళ నందీశ్వరరావుకి కొడుకు మీద లోలోపల ఎంత ప్రేముందో, పైకి అంత కఠినంగానూ వ్యవహరిస్తాడు. "కట్నం ఒద్దన్న వాణ్ణి ఏ ఆడపిల్లా కన్నెత్తి కూడా చూడదు. నోర్మూసుకుని నాతో రా..." అంటూ కసిరాడు కొడుకును.

పెళ్ళికూతురు పేరు ప్రమీల. ఇరవైరెండేళ్ళుంటాయి. చూపులకు బావుంటుంది. పసితనంలోనే తండ్రి పోవడంతో తల్లి శాంతమ్మే ఆమెను పెంచి పెద్ద చేసింది. ఆవిడకు నలభైఐదేళ్ళుంటాయి.

"శాంతమ్మగారూ! ఈ బడుద్ధాయి మా అబ్బాయి" అంటూ తండ్రి తనను పరిచయం చేస్తూంటే, అదే తన పేరనుకుంటారేమోనని "అబ్బే నా పేరు చంటబ్బాయండీ" అన్నాడు కొడుకు కంగారుగా.

కిసుక్కున నవ్వు వినిపించింది. ఎదురుగా కూర్చున్న ప్రమీల వంక చూశాడు చంటబ్బాయ్. నవ్వింది తాను కాదన్నట్టు తలెత్తి పక్కకు చూపించింది ఆ పిల్ల.

అటువైపు చూసిన చంటబ్బాయ్ ఉలిక్కిపడి "అరె... సహజగారూ! మీరు... ఇక్కడ..." అన్నాడు ఆశ్చర్యంగా.

గుమ్మంవద్దే నిలుచుండిపోయిన సహజ ముందుకొచ్చి, "ప్రమీల నా ఫ్రెండ్. దానికి పెళ్ళిచూపులని తెలిసి వచ్చాను. ఆ పెళ్ళికొడుకు మీరేనని ఇప్పుడే తెలిసింది" అంది నవ్వుతూ. నవ్వుతుంటే ఆమె బుగ్గలు చొట్టలు పడ్డాయి.

"నాన్నా! ఈమె నా కొలీగ్ సహజ" అంటూ తండ్రికి పరిచయం చేశాడామెను. నందీశ్వరరావుకి నమస్కరించిందామె.

శాంతమ్మ వృత్తాంతం తెలుసుకున్న నందీశ్వరరావు, "అయ్యో పాపం! మీదీ నా కేసులాగే ఉంది. మా ఆవిడ చనిపోతే మావాణ్ణి నేనే పెంచి పెద్దచేశాను" అంటూ తన విషయం కూడా చెప్పుకొచ్చాడు. "ఏమిటోనండీ, ఏ జీవిత పుస్తకం తెరిచినా ఒక్కో కొత్త భారతం కళ్ళముందు కదులుతుంది" అంటూ నిట్టూర్చాడు.

"పిల్ల పెళ్ళి కాస్తా అయిపోతే నా నెత్తిమీది బరువు దిగిపోతుందనుకోండి" అంది శాంతమ్మ.

"అమ్మాయి కుందనపు బొమ్మ. కళ్ళకద్దుకుని చేసుకుంటారెవరైనా" అన్నాడు నందీశ్వరరావు.

"అంతా మీ నోటి చలువ! అబ్బాయి అభిప్రాయం కూడా తెలుసుకుంటే..." అందామె.

"మా వాడెప్పుడూ నా మాట కాదనడు" అని నందీశ్వరరావు అనడంతో 'నిజమా?' అనుకుని



## పాపం అంత్రామాలీ!

రామ్‌గోపాల్‌వర్మ ప్రోడక్ట్ నెం.2 అంత్రామాలీని ఈ మధ్య అతను పట్టించుకోవడమే మానేశాడట. దీనికి కారణం రామ్‌గోపాల్ వర్మ జీవితంలోకి ఊర్మిళ తిరిగి రావడమే. అంత్రామాలీ ఊర్మిళ కావాలనుకుంది. అయితే రామ్‌గోపాల్‌వర్మ ఆమెను మాధురీ దీక్షిత్‌లా చేస్తున్నాడు. ఏది ఏమైనా రామ్‌గోపాల్ వర్మ జీవితంలో అంత్రామాలీకి ఇంపార్టెన్స్ తగ్గిపోయింది. దీనితో అంత్రామాలీని అసిస్టెంట్స్‌కి అప్పజెప్పి రామ్‌గోపాల్‌వర్మ ఎంచక్కా ఊర్మిళతో చెక్కర్లు కొడుతున్నాడు. పాపం అంత్రామాలీ!

విస్తుపోయాడు చంటబ్బాయ్.

నందీశ్వరరావు లేచి, 'మనం లోపలికి వెళ్ళి మాట్లాడుకుందామా?' అన్నాడు ఆవిడతో.

చంటబ్బాయ్‌కి అర్థమైపోయింది "నాన్నా! నన్ను వేలం వేయడానికే లోపలికి వెళుతున్నావు కదూ! కట్నం తీసుకుంటే నేనసలు పెళ్ళే చేసుకోను. వచ్చే జన్మలో కటిక దరిద్రుడిగా పుట్టినా సరే! ఆఁ..." అన్నాడు తండ్రి చెవిలో.

"నువ్వు నోర్మూయ్యరా పిల్లకాకీ!" అని నెమ్మదిగానే కొడుకును మందలించి, శాంతమ్మతో లోపలికి వెళ్ళిపోయాడు నందీశ్వరరావు.

"మా ప్రమీల మంచిపిల్ల!" అంది సహజ మాటలు కలుపుతూ.

"మీరు కాదా?" అనడిగాడు చంటబ్బాయ్.

"చతురులే!" అంటూ నవ్వేసిందామె.

పెద్దవాళ్ళు తిరిగొచ్చారు "పైసా కట్నం లేకుండా సంబంధం ఖాయం చేసేశాను" అన్న తండ్రి వంక అపనమ్మకంగా చూశాడు చంటబ్బాయ్.

"వచ్చేవారమే పెళ్ళి. రిజిస్ట్రార్ ఆఫీసులో" అన్నాడు నందీశ్వరరావు మళ్ళీ.

నిరుత్సాహం పడిపోయాడు చంటబ్బాయ్.

"రిజిస్టర్డ్ మ్యారేజా?" అంటూ.

"ముదిరిన వయసులకు పందిరి పెళ్ళిళ్ళు బావుండవని..." అంటూన్న తండ్రి పలుకులు పూర్తి కాకుండానే "నీ కళ్ళకు నేను ముదురు బెండకాయలా కనిపిస్తున్నానా?" అన్నాడు ఉక్రోషంగా.

సహజ కిసుక్కుమనడంతో నాలుక్కరుచుకున్నాడు.

"ముదిరిన వయసులు మావిరా. నాదీ శాంతమ్మగారిదీను" అన్న తండ్రి వంక అయోమయంగా చూశాడు.

"ఔన్రా చంటీ! శాంతమ్మగారూ, నేనూ ఒకే పడవలోని ప్రయాణీకులం. అందుకే ఒకరికొకరం తోడైతే బావుంటుందనిపించింది..."

"నాన్నా...!"

"నువ్వు, ప్రమీల పెరిగి ప్రయోజకులయ్యారు. మీ పెళ్ళిళ్ళు మాకో సమస్య కాదు" అన్నాడు నందీశ్వరరావు.

చంటబ్బాయ్‌కి హఠాత్తుగా నీరసం ముంచుకొచ్చింది.

"అంతేనంటావా, నాన్నా!" అన్నాడు. మనసులో మాత్రం 'కథ మళ్ళీ మొదటికొచ్చింది. పెళ్ళిచూపులు నాకు అచ్చిరావని ఖచ్చితంగా తేలిపోయింది. పెళ్ళాం కావలసింది చెల్లయి కూర్చుంది. హత విధీ! ఏమి నా గతి?" అనుకుని చిన్నగా నిట్టూర్చాడు.

ఇన్నేళ్ళ తరువాత తండ్రి ఓ ఇంటి వాడవుతున్నందుకు ఆనందమూ కలిగింది. మనస్ఫూర్తిగా అభినందించాడు.

"అమ్మకో తోడు లభిస్తున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది" అన్న ప్రమీల సమాధానం కూడా అందరినీ హర్షంలో ముంచింది.

"నేను తరువాత వస్తాను, నువ్వెళ్ళు" అన్న తండ్రి మాటలతో బయటకు దారితీసిన చంటబ్బాయ్ వెనకాలే వెళ్ళింది సహజ.

"జరిగిందానికి మీరు అప్‌సెట్ అయ్యారు కదూ!" అంది జాలిగా. "మీ పేరంతటి సహజమే కదా అది!" అన్నాడు చంటబ్బాయ్ నవ్వడానికి ప్రయత్నిస్తూ.

"చమత్కారులే సుమా!" అంది నవ్వుతూ.

"మీరేమీ అనుకోనంటే మీతో ఓ మాట చెప్పాలనుకుంటున్నాను".

ఏమిటన్నట్టు చూశాడతను.

కాలి బొటన వేలితో నేలపైన రాస్తూ మీ కభ్యంతరం లేకపోతే "నేనూ మీ అర్ధాంగిని కావాలనుకుంటున్నాను" అంది మెల్లగా.

"సహజగారూ!" విస్మయంగా చూశాడతను.

ఆమె నవ్వి "గారు అనకండి, అసహజంగా ఉంటుంది" అంది.

"ఇది... ఇది కల కాదు కదా!"

"పోనీ, చెయ్యి గిల్లి చెప్పమంటారేమిటీ?" కొంటెగా అడిగింది.

"ఒద్దులెండి" అన్నాడు కంగారుగా చేతులు వెనుక దాచేసుకుంటూ.

"అయితే మీరు ... నన్ను...?"

"ప్రేమిస్తున్నాను అంటే, అంతకంటే పచ్చి అబద్ధం మరోటుండదు" అని "మీరంటే నాకిష్టం. అంతే...!" అంది సిగ్గుతో తల వాల్చి పైట కొంగు నములుతూ.

చంటబ్బాయ్ ఆనందం అవధులు దాటింది. "మీ నవ్వన్నా, నవ్వితే చొట్టలు పడే బుగ్గలన్నా నాకూ ఇష్టమే సహజా!" అన్నాడు.

"నా పెళ్ళిచూపులన్నీ హుళక్కి కావడం నా అదృష్టం!"

"నా అదృష్టం కూడా!" అందామె చెక్కిళ్ళు ఎర్రబడగా.

"నాన్నా!" అన్నాడు చంటబ్బాయ్ హుషారుగా తండ్రి వైపు తిరిగి.

"అంతా వింటూనే ఉన్నాంలేరా!" అన్నాడు నందీశ్వరరావు ప్రసన్నవదనంతో.

"ముచ్చటైన జంట!" అంది శాంతమ్మ.

"మిమ్మల్ని ఆశీర్వదించండి మావయ్యగారూ!" అంటూ నందీశ్వరరావు పాదాలకు నమస్కరించింది సహజ. "ఔను నాన్నా!" అంటూ ఆమెకు జతయ్యాడు చంటబ్బాయ్.

"కళ్యాణమస్తు!" అని దీవించాడు నందీశ్వరరావు మనస్ఫూర్తిగా.

*